# Valedictory of Two day National Seminar on

# “Telugu Katha Vikasam-Saamaajika Udhyamalu”

02-03-2019

ద్రావిడ విశ్వవిద్యాలయం, తెలుగు మరియు అనువాద అధ్యయనశాఖ ఆచార్య కిన్నెర శ్రీదేవి ఆధ్వర్యంలో తెలుగు కథా వికాసం – సామాజిక ఉద్యమాలు అనే అంశంపై రెండు రోజుల జాతీయ సదస్సులో భాగంగా శనివారం సాయంత్రం 3.30 జరిగిన ముగింపు సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన వర్సిటీ ఉపాధ్యక్షులు ఆచార్య యెడ్ల సుధాకర్‌గారు మాట్లాడుతూ కథా సాహిత్యం సమాజాన్ని సరైన మార్గంలో ఉంచడానికి దోహదం పడుతుందని అన్నారు. సమాజంలో మనం చూస్తున్న సంఘటనలు, అనుభవిస్తున్న కష్టాలను ప్రజలకు తెలియజేస్తు వాటి నుండి విముక్తి పొందడానికి కథా సాహిత్యం అవసరం ఈనాటి సమాజానికి ఎంతో అవసరం అన్నారు. ప్రతి విద్యార్థి కథా సాహిత్యాన్ని చదవడం ద్వారా భాషతోపాటు విజ్ఞానాన్ని కూడా పొందవచ్చని తదనుగుణంగా భావిభారత పౌరుడిగా గుర్తింపు పొందడానికి దోహదం పడుతుందన్నారు.

ఈ సమావేశానికి ప్రత్యేక ఆహ్వానితులుగా విచ్చేసిన బహుజన సాహిత్య సిద్ధాంతవేత్త జి. లక్ష్మీనరసయ్యగారు మాట్లాడుతూ తెలుగు కథా జనజీవన స్రవంతిలో నుంచి పుట్టుకొచ్చిన మహత్తర సాహితీ ప్రక్రియ అన్నారు. తెలుగు కథా సాహిత్య ఉద్యమానికి సంస్కరణోద్యమం, జాతీయోద్యమం, అభ్యుదయ ఉద్యమాలు ప్రధాన పాత్ర పోషించాయని వీటి నుండే ఆధునిక కథాసాహిత్యంలో స్త్రీవాదం, దళితవాదం, ప్రాంతీయవాదం, ముస్లిం మైనారిటీవాదాలు ప్రత్యేక రూపుదిద్దుకొని విప్లవాత్మకమైన పుంతలు తొక్కాయని అన్నారు. ఏ ఉద్యమమైన రావడానికి ఆర్థిక, రాజకీయ, ప్రాంతీయ అసమానతలతోపాటు అణచివేత్త కూడా ప్రధానమైనదని అన్నారు. స్వాసంత్రోద్యమం ప్రధానంగా రాజకీయ స్వేచ్ఛను కోరుకుందని అన్నారు. సామాజిక, ఆర్థిక మూలాలను పరిష్కరించే ఉద్దేశ్యంతో మార్క్సిస్టు విప్లవ ఉద్యమం ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. ఈ ఉద్యమం తరువాత వచ్చిన దళిత, ముస్లిం, మైనారిటీ, బి.సి. ఉద్యమాలు తిరుగుబాటు ధోరణితో వచ్చిన సాహిత్యం ఉద్యమం అన్నారు. వర్గాలతో నిమిత్తం లేకుండా కులాలు ఉన్నాయి కాని కులాలతో నిమిత్తం లేకుండా వర్గాలు రాలేదని అన్నారు.

ఈ కార్యక్రమంలో ద్రావిడ విశ్వవిద్యాలయ పాలకమండలి సభ్యులు ఆచార్య కనకరత్నంగారు, డీన్ డాక్టర్ సుశీలగారు, దక్షిణ భారతదేశ విశ్వవిద్యాలయం నుంచి విచ్చేసిన పత్రసమర్పకులు, కథా రచయితలు, పరిశోధకులు, విద్యార్థినీవిద్యార్థులు పాల్గొన్నారు.

